ఎడిటర్ : గద్దం నారరాజు
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
RNI . TELTEL / 2022 / 83463
హైదరాబాద్
బుధవారం
10 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 38
పేజీలు : 10
వెల రూ.5.00
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna
Epaper : WWW.tharangalu.comEpa

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే

- భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా
- పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం
- ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది
- మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోదీ

తరంగాలు-మాస్కో

రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అననారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్

-మిగతా 2 లో



## రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

- దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే
- ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం
- తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం
- రాహుల్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

తరంగాలు-న్యూఢిల్లీ,

రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు

-మిగతా 2 లో



## మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

-ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నా
-కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,
ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో

-మిగతా 2 లో

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం


- ఆటంకాలు ఉంటే తొలగించి సహకరిస్తాం
- ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...
- హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి
- ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో

-మిగతా 2 లో





## అంగరంగవైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

హైదరాబాద్, హైదరాబాద్ బల్కంపేట్ ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరిగింది. .అమ్మవారి కల్యాణానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ఎల్లమ్మ కల్యాణానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ,పొన్నం

-మిగతా 2 లో



## కెసిఆర్ రాజకీయాన్నే కొనసాగిస్తున్న కాంగ్రెస్

- రాజకీయాలను భ్రష్టు పట్టించిన ఘనుడు కెసిఆర్
- గజ్వేల్ అభినందన సభలో ఎంపి రఘునందన్ రావు

తరంగాలు-సిద్దిపేట,

కేసీఆర్ చేసిన రాజకీయ దారిద్యాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్నదని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. గజ్వేల్ పట్టణంలో బీజేపీ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ముఖ్య అతిథిగా రఘునందన్ రావు పాల్గొన్నారు. తెలంగాణను భ్రష్టు పట్టించిన , రాష్ట్ర రాజకీయాలను

-మిగతా 2 లో

## 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి సాయం

- కోటీశ్వరులను చేయాలన్న సిఎం సంకల్పం
- సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం
- సీజనల్ వ్యాధులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
- జిల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



హైదరాబాద్,
రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి

-మిగతా 2 లో



## ఉచిత సిలిండర్ల పేరుతో మోసం

-అప్రమత్తంగా ఉండాలిన భారత్ గ్యాస్ హెచ్చరిక

2

RNI . TELTEL / 2022 / 83463 తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper

## మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

(మొదటి తరువాయి)

నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు.'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరపున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

(మొదటి తరువాయి)

ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## అంగరంగవైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

(మొదటి తరువాయి)



ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మీ కూడా హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి దేవస్థానం అమ్మవారి గర్భాలయాన్ని ఆలయ అధికారులు ప్రత్యేకంగా అలకంరించారు. అమ్మవారి మూలవిరాట్ కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి 27 చీరలు,స్వామి వారికి 11 పంచెలతో . రంగు రంగుల పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు. అమ్మవారి మూలవిరాట్‌కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఆలయంలో ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమచ్చారు. రంగురంగు పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు సిబ్బంది. భక్తుల కోసం క్యూలైన్లు, ÷ఎఖ ఎంట్రీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. లక్షల్లో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూడ్రోజుల కల్యాణ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు పెళ్లి కల్యాణ మహోత్సవం జరిగింది. బుధవారం ఉదయం 5 గంటలకు నాదస్వర మంగళ వాయిద్యములు, అభిషేకం నిర్వహిస్తారు. దేవతాపూజలు, అగ్ని ప్రతిష్ఠ గణపతిహోమం, మహా శాంతి హోమం, బలిహరణం, పూర్ణాహుతి ఉంటాయి. అలాగే రాత్రి ఆరు గంటల నుంచి అమ్మవారి రథోత్సవం జరుగనుంది. దీంతో కళ్యాణ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

# పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే

(మొదటి తరువాయి)

సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు. డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడింది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరించడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్టమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు.

# రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..

(మొదటి తరువాయి)

రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని మాత్రం పాటించడం లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్ ఎంఎల్ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు 9 సార్లు అధికారం కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మా భారాస ఎమ్మెల్యేలను ఆరుగురిని లాగేసుకుంది.

## 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి సాయం

(మొదటి తరువాయి)

కుమారి ఆదేశించారు. వనమహోత్సవం, మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై నేడు జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటెందుకు లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే వరంగల్ లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో సరిపడ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్క ను జియోటాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటేందుకు జిల్లాలోని సీనియర్ అధికారులు దత్తత తీసుకోవాలని సూచించారు. ఎ÷-లాంటేషన్ సైట్లను జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్రంలో రానున్న ఐదేళ్ళలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక బృందాలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని, రానున్న ఐదేళ్ళలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్య సాధనకు త్వరలోనే ఒక విధాన నిర్ణయం పత్రాన్ని విడుదల చేయనున్నట్టు సి.ఎస్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ ల తయారీ పనులను సకాలం లో పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. రెండో సెట్ యూనిఫామ్ ల పనులను కూడా త్వరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటు ను త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలి. ఇంకా అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం, ఈ నాటికి, 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్ లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీని జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని సి.ఎస్ స్పష్టం చేశారు.

## కెసిఆర్ రాజకీయాన్నే కొనసాగిస్తున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కలుషితం చేసిన బావ బామ్మర్దులు ఇద్దరు కలిసి ఢిల్లీలో సమావేశం పెట్టారు. సిరిసిల్ల ఎమ్మెల్యే నేషనల్ మీడియా ముందు సన్నాయి నొక్కుతుండు. సైకిల్ గుర్తు మీద గెలిచిన తలసానినీ ఏ రాజ్యాంగం ప్రకారం బీఆర్ఎస్ పార్టీలో తీసుకొని కేసీఆర్ ఎలా మంత్రినీ చేశారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని హరీష్‌రావు అంటుండు. సిగ్గులేకుండా ఇదే గజ్వేల్లో రూ.100 ఖర్చు పెట్టీ, ఓటుకు రూ.1000 పంచిన ఆయన ఢిల్లీ పోయి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ఈ దేశానికి పట్టిన దరిద్రం. పార్టీ ఫిరాయింపులకు, భారత రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి పుట్టిందే ఆ పార్టీ. ఢిల్లీకి పోయి ప్రెస్ మీట్ పెడితే ఎవరు భయపడరు. మీరు ఢిల్లీ గేట్ వద్ద నుంచి పార్లమెంట్ దాకా ముక్కు నేలకు రాసి మేము నిన్నటి దాక తప్పు చేసినం భవిష్యత్‌లో తప్పులు చేయమని చేస్తేనే క్షమాపణ కోరితేనే తెలంగాణ గడ్డ మీద తిరగాలి,లేదంటే ఉరికించి కోడతాం' అని రఘునందన్ రావు స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.

## ఉచిత సిలిండర్ల పేరుతో మోసం

### -అప్రమత్తంగా ఉండాలిన భారత్ గ్యాస్ హెచ్చరిక

హైదరాబాద్,

రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్యాస్ సరఫరా చేసే భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ తమ కస్టమర్లను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. నేరగాళ్లు తమ కంపెనీ లోగో ఉపయోగించి ఫ్రీ గ్యాస్ సిలిండర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని.. వినియోగదారులను హెచ్చరిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. వాట్సాప్ ద్వారా నకిలీ ఖాతాను ఇన్ స్టాల్ చేయించి.. కస్టమర్ల సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడానికి యత్నిస్తున్నారని కంపెనీ తెలిపింది. మోసగాళ్ల మాటలు విని ఒక వినియోగదారుడు ఇప్పటికే డబ్బు చెల్లించాడని భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ పేర్కొంది.

# చిరంజీవి స్ఫూర్తితో సిని రంగంలో రాణిస్తున్న మూసా అలీ ఖాన్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో నల్లగొండ జిల్లా చదువు వెలుగు కార్యక్రమం లోకళాకారుడు గా ప్రశంసా పత్రం.గతంలో మిర్యాలగూడ స్థానిక బీయిడి కళాశాల పూర్వ అధ్యక్షులు మరియు ఫౌండర్ గా సేవలందించడం మరియుమార్గదర్శి పూర్వ డెవలప్మెంట్ ఆఫీసర్ గా, పూర్వ యల్.ఐ.సి.ఏజెంట్.గా, నటుడు గా, నిర్మాత గా, సామాజిక వేత్త గా, గాయకుడు గా,పూర్వ సీ.బీ.ఐ.జేడీ.లక్షీనారాయణగారితో.అవార్డ్.తీసుకోవడం జరిగింది .అదేవిధంగా అటల్ .బిహారీవాజ్.పేయ్.అవార్డ్, పీవీ నర్సింహారావు అవార్డు, దర్శకుడు కోడి రామకృష్ణ అవార్డు, యన్ టి ఆర్ అవార్డు, సూపర్ స్టార్ కృష్ణ అవార్డు, అక్కినేని నాగేశ్వరరావు అవార్డు తో పాటు కళా రంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో అతిధి గా, విశిష్ట అతిథిగా, ప్రత్యేక అతిథిగా,ముఖ్య అతిథిగా పాల్గొని కళా కారులను ప్రోత్సహిస్తూ సన్మానించడంకార్యక్రమ నిర్వాహకులకు తనవంతు సహాయ సహకారాలు అందించి అట్టి కార్యక్రమాల్లో పాల్గొన్న సెలబ్రిటీ లు, సినీ కళాకారులు, రాజకీయ నాయకుల చేతసన్మానించబడటం.మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మనం ఫౌండేషన్. 8వ.వార్షికోత్సవంలో.హానరరీ డాక్టరేట్ అవార్డ్ 11జులై2024నాడుహైదరాబాద్ లో అందుకోవడం గర్వంగా, సంతోషం గా ఉందనిఈ కార్యక్రమానికి హీరో డాక్టర్ సుమన్, డాక్టర్ గజల్ శ్రీనివాస్, డాక్టర్ దైవజ్ఞ శర్మ మరియుతెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్, తెలంగాణ గ్రామీణ క్రికెట్ అసోసియేషన్, ఒలింపిక్ గేమ్స్ జనరల్ సెక్రటరీడాక్టర్.పి.భువనేశ్వరితోపాటుఎంతో మంది డాక్టరేట్ అతిధులు మరియు డాక్టరేట్ గ్రహీతలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి డాక్టరేట్ ప్రదానం చేస్తున్న సంస్థ నిర్వాహకులకునన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు నాతోటి సినీ కళాకారులకు గాయనీ గాయకులు సంగీత దర్శకులు కళాకారులకు మరియు యూట్యూబ్ ఛానెల్స్ వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిర్యాలగూడ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మార్కెట్ యార్డు కార్యాలయం నందు మార్కెట్ సెక్రటరీ మరియు ఇతర ఉద్యోగులతో రివ్యూ కార్యక్రమం నిర్వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో చాలా మార్పులు జరగాలి.. మార్కెట్ వచ్చే రైతుకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి... ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పని చేయాలని సూచించారు .. అలాగే ఉద్యోగులతో మాట్లాడి మార్కెట్ యార్డు పూర్తి వివరాలు తెలుసుకున్నారు ..

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకీ మంత్రి పదవి ఇవ్వలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం అభివృద్ధిలో వెనుకబడిన ఆలేరు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడపడానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రతినిధి ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ఈ విడత మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పించాలనిఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ 7వ వార్డ్ ఇన్చార్జ్ తాళ్లపల్లి మహేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి(ఉచిత అంబులెన్స్ సౌకర్యం , కరోనా కష్ట కాలంలో ప్రజలకు నిత్యవసర సరుకులు,బియ్యం పంపిణీ , వాటర్ ఫిల్టర్ల ఏర్పాటు , తండాలలో బోర్లు వేసినీటి సౌకర్యం కలిగించడం,ప్రతి ఇంటికి వాటర్ క్యాన్ల పంపిణీ) నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ,వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం మార్గం చూపుతున్న బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వడం బడుగు బలహీన వర్గాలు అందరినీ గౌరవించినట్లు అవుతుంది.

## ఘనంగా మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలు






**తరంగాలు /కన్నాయిగూడెం:**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గిరిజన, ఆదివాసి ముద్దుబిడ్డ ములుగు జిల్లాకు చెందిన ధనసరి అనసూయ సీతక్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఇంకెన్నో జరుపుకోవాలని మండల నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలకు హాజరై కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్చార్జి జాడి రాంబాబు, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు అబ్బు రమేష్ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు, మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం నాగేష్,టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సాంబశివ, మండల కోఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, మండల టౌన్ అధ్యక్షుడు సత్యం,బొల్లె భాస్కర్, చీదరి సుమన్, పళ్ళ లచ్చుబాబు, గాయం జనగాం వెంకట్ రాజబాబు జంగ కృష్ణ కావేరి రాంబాబు ముత్తయ్య, నర్సింగరావు లక్కాకుల రామారావు, బిక్షపతి ,సునార్కని సురేందర్, గడ్డం రవీందర్, సునార్కని ప్రమోద్ ,మాదాసు రాజేందర్ ,రాఘవులు బౌద్ధ సుధాకర్ సుమన్ రాజబాబు సునార్కని భద్రయ్య కుమ్మరి కుమార్ చిలువేరు చిరంజీవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెర్ల నుండి వేములకొండ స్టేజ్, వరకు బి.టి రోడ్డు మర్మతులు తక్షణమే చెపట్టాలి








**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం నుండి వేములకొండ స్టేజ్ వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని , స్టేజి నుండి ఆత్మకూరు(ఎం)వరకు డబల్ రోడ్డు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా కమిటీ పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా పల్లెర్ల గ్రామంలో మంగళవారం రోజు పల్లెర్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుంతలు పడి ప్రజలకు ఇబ్బంది అవుతున్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని నూతన రోడ్డును వేయాలని నిరసన. వివిధ గ్రామాలకు సంబంధించిన అనేకమంది ప్రయాణికులు కార్మికులు విద్యార్థులు వృత్తిదారులు రైతులు ప్రయాణం చేస్తున్న పరిస్థితి ఉన్నదని రోడ్డు మొత్తం ధ్వంసమై వెళ్లడానికి ఇబ్బందులు పడుతూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ అధికారులు పలుమార్లు రోడ్డు విషయంలో వారి దృష్టికి తీసుకుపోయిన గత నాలుగైదు సంవత్సరాలుగా పట్టించుకోవడంలేదని గత ఎమ్మెల్యే కూడా రోడ్డు విషయంలో పట్టించుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోడ్డు వివిధ గ్రామాల ప్రజలకు ప్రధాన రోడ్డుగా మారిందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, గ్రామ కార్యదర్శి గుండబోయిన స్వామి, మండల కమిటీ సభ్యులు నాయిని కృష్ణారెడ్డి, నాయినిరామ్ రెడ్డి, యాదిరెడ్డి, రోషి రెడ్డి, ఎరుకల చంద్రయ్య, లోడి గోపాల్, కానుకుంట్ల నరసింహ, సంఘపాక నరసింహం, గుండబోయిన మహేష్, వట్టిప్పల్లి ఐలయ్య, మేడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకీ మంత్రి పదవి ఇవ్వలి



**తరంగాలు , ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని బీరప్ప కామరతి దేవాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కుటుంబ సభ్యులతో కలిసి బీరప్ప కామరతి దేవతలకు పూజలు చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సైని సత్కరించీన పారుపల్లి గ్రామస్తులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల నూతన ఎస్సై కిష్టయ్య బాధ్యత స్వీకరించిన సందర్భంగా శాలువాతో సత్కరించిన పారుపల్లి గ్రామస్తులు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, పాల సంఘం చైర్మన్ తవిటి మల్లారెడ్డి, నాయకులు బండ నరసయ్య, గుండ వీరయ్య, బొంగు ఎల్లయ్య యాదవ్,తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడలో గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన -ఎమ్మెల్యే - బిఎల్ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ను యంఈఓ తో కలసి ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ హాస్టల్ లోని ఉదయం అల్పాహారం చూసి నాణ్యత లేకుండా ఎలాంటి పోషకాలు లేని ఇలాంటి అల్పాహారం విద్యార్థులకు పెడుతున్నారా అంటూ హాస్టల్ సిబ్బందిపై మరియు ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు... ప్రతిరోజూ ఉదయం పెట్టే అల్పాహారం లిస్ట్ మరియు ఈరోజుఅల్పాహారంలో ఉపయోగించిన వస్తువుల లిస్ట్ వెంటనే నాకు వివరణ ఇవ్వాలని సూచించారు .. అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.. హాస్టల్ లో టాయిలెట్స్ శుభ్రంగా లేవు ఇలా ఉండటం మూలాన దోమలు అధికమై విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వెంటనే వాటిని శుభ్రపరచి ప్రతిరోజూ సానిటైజేషన్ చేయాలి అని హెచ్చరించారు... అనంతరం విద్యార్థులతో కలిసి ఉదయం ప్రేర్ లో పాల్గొని సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు.. నేను రాజకీయాలు చేయడానికి వచ్చిన రాజకీయ నాయకుణ్ణి కాదు.. నేను అప్పుడైనా, ఇప్పుడైన, ఎప్పుడైనా ఒక సామాజిక కార్యకర్తని మాత్రమే.. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చు అని అన్నారు...

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## దానసరి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు


### -మండల కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కాంగ్రెసు పార్టీ మోటాకొండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ సోమవారం రోజు ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలంగాణ ఉక్కు మహిళ పీడిత ప్రజల ఆశా జ్యోతి టైగర్ దానసరి సీతక్కని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.వీరితోపాటు మండల కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### -డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బిజెపి మండల కిసాన్ మోర్చా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీలా పేరుతో కాలయాపన చేయడాన్ని బీజేపీ కిసాన్ మోర్చ నిరసిస్తుంది. ఇది యావత్ తెలంగాణ రైతులను మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా భావిస్తుంది. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో నెరవేర్చకపోవడం దురదృష్టకరం మేనిఫెస్టోలో విధంగా కాకుండా సబ్ కమిటీల అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరం.రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోల పరుస్తూనే ఉంది. రుణమాఫీ కానీ కారణంగా రైతులు తలదించుకోవాల్సి వస్తుంది. ఇక కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు అందిస్తాం అన్న ఆర్థిక తోడ్పాటు ఈ ప్రభుత్వం నోరు మెదపకపోవడం దుర్మార్గం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాశీనాథ్ , జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ సాయి, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, అశోక్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి మంత్రి పదవి రావాలి






### -మైసమ్మ తల్లికి మొక్కుకున్న ఓబీసీ మండల అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కాంగ్రెసు పార్టీ మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తినీ ఉప్పలయ్య గౌడ్ పత్రికలకు సోమవారం రోజు విడుదల చేసిన ప్రకటనలో వారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం , ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే, ఆపదలో ఉన్నవారికి అన్నగా తోడు నిలిచే బీసీ నాయకుడు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్లా అయిలయ్య ఎమ్మెల్యేగా గెలవాలని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మంత్రి మండలి విస్తరణలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి సముచిత మంత్రి పదవి దక్కాలని చౌటుప్పల్ దగ్గర ప్రాంతంలో ఉన్న భక్తుల కొంగు బంగారం అయిన ఆదోని మైసమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంలో ఆ ప్రాంత ఇంచార్జిగా ఉన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలన్నకి ఎమ్మెల్యే టికెట్ రావాలి గెలవాలని స్థానిక ఆదోని మైసమ్మ తల్లిని కోరుకోవడం ఆ తల్లి దీవెనలు,నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో టికెట్ రావడం ఎమ్మెల్యే గెలుపొందడం జరిగింది. అదే నమ్మకంతో మళ్ళీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బిర్ల అయిలయ్య ప్రజా ప్రతినిధులు ప్రజలకు మరిన్ని సేవలు మంత్రిగా చేసేందుకు వారిని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పెద్ద మనసు ఇవ్వాలని కోరుకుంటూ చౌటుప్పల్ ఆదోని మైసమ్మ తల్లికి కుటుంబ సభ్యులతో కలిసి ఒడి బియ్యం పోసి మొక్కులు మొక్కుకొని తీర్చుకున్నాము అని ఉప్పలయ్య గౌడ్ తెలియజేసారు.

## ధనసరి అనసూయ సీతక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం రోజు ములుగు జిల్లా కేంద్రంలో సమ్మక్క సారలమ్మల ధిక్కార వారసత్వాన్ని కొమురం భీం పోరాట తత్వాన్ని పునికి పుచ్చుకున్న అడవితల్లి ముద్దు బిడ్డ స్త్రీ శిశు సంక్షేమం మరియు గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి సీతక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు

### తెల్పిన రాజపేట యూత్ కాంగ్రెసు నాయకులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ములుగు శాసన సభ్యులు పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) 53వ జన్మదిన వేడుకలు (ఉమ్మడి వరంగల్ జిల్లాలోని) ములుగు జిల్లాలోని జంగాలపల్లిలో సీతక్కను ఆలేరు నియోజకవర్గ నాయకులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో యూత్ కాంగ్రెసు మండల అధ్యక్షుడు ఇంజ నరేష్, కళ్ళెం పాండు,ఇంజ శ్రీరాములు, యాదగిరి గుట్ట ఎస్సీ సేల్ అధ్యక్షులు బూడీద మధు, గ్రామ శాఖ కాకల్ల శ్రీకాంత్,గోలీ ఉదయ్ కిరణ్, ఇంజ చీంటు,ఇంజ కార్తిక్, తదితర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 81 జీవోను వెంటనే అమలు చేయాలి

### -61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు కు న్యాయం చేయాలి

### -కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలకు ఇచ్చిన మాట ప్రకారం జీవో 81ని వెంటనే అమలు చేయాలని ఖమ్మం జిల్లా వీఆర్ఎల సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ కి వెళ్లిన వీఆర్ఎలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా వీఆర్ఏ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వీఆర్ లను జీవోలో రెండు రకాల అంశాలుగా పొందుపరిచారని రాష్ట్ర వ్యాప్తంగా వున్న వీఆర్ఏలు 20555 మందిని రెండు అంశాలుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 61సం రాలు లోపు వీఆర్ ఏలు 61సంరాలు నిండిన వీఆర్ఎలు గా గుర్తించిందని 61సం రాలు లోపు వున్న 1658 మందిని రెగ్యులర్ చేసిందని ఇంకా మిగిలిన 3797 మంది వీఆర్ఎల వారసులకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇవ్వాలేదన్నారు. ఇదే సమస్యలపై మంత్రులు అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకపోవడంతో మానసిక ఆందోళనకు గురవుతున్నామని గత ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య నియామకలకు అనుమతి ఇస్తూ జీవో 81, 85 జీఒ జారీ చేసిందని జీవో ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎ వారసులకు కారుణ్యనియామకాలు చెప్పట్టేందుకు అవకాశం లభించిందని 81 జీవో అనుసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఎల వారసుల వివరాలు సిసిఎల్ ఏ ఆదేశాల మేరకు తాహసీల్దార్ కార్యాలయాల నుండి కలెక్టరేట్లు డేటా సేకరించడం జరిగిందని వారసుల వివరాలలో భాగంగా జీవో ప్రకారం విద్యార్హతలు సర్టిఫికెట్లు ఫ్యామిలీ మెంబర్స్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ అఫిడివిట్ కుల ధ్రువీకరణ నివాస దృవీకరణ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించి 11 నెలలు గడిచినా వీఆర్ఎ వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సంఘ నాయకులు చిర్రా నాగేశ్వరావు పెంటు సాహెబ్ యాకోబు మీరా ఇబ్రహీం జానీ మోహినుద్దీన్ మీరా రాము వీరయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో మంగళవారం రోజు ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ ఎంపీఓ జులూరు పద్మావతి శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం వరకు గుంతలు తీసి మొక్కలు నాటటానికి సిద్ధం చేయాలని అన్నారు. గుంతలను ఉపాధి హామీ పథకంలో నిర్ధేశించిన కోలతల ప్రకారం తీసి 300 రూపాయల వేతనం తీసుకోవాలని కూలీలకు సూచించారు. వీరివెంటా పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధి హామీ ఏపీఓ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, కూలీలు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానమహోత్సవం




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపులే పాఠశాల,కళాశాల నుండిబదిలీలు,పదోన్నతి పై వెళు తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ ఈ.స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును కళాశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేదిసర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిధి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

పాము కాటుకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతల్లగూడెం గ్రామానికి చెందిన ఉదగిరి ఎల్లయ్య(60) తన తమ్ముని తో కలిసి 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం పొలంలో గడ్డి కోయడానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో 108కు సమాచారం అందించి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు 9వ తేదీ మంగళవారం రోజున చికిత్స పొందుతూ మృతి చెందాడు ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## గుంతల మయమైన బీటి రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**-సిర్పంగి స్వామి**
**-సిపిఎం మండల కార్యదర్శి**

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామం నుండి అరూర్ వరకు గుంతలమైన నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాడ్ చేశారు.మంగళవారం సిపిఎంపోరుబాటకార్యక్రమంలో భాగంగా వెల్వర్తి గ్రామంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెల్వర్తి గ్రామం నుండి అరూరు వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే అనేకమంది ప్రయాణికులకు రైతులకు తీవ్రమైన ఇబ్బందులను కలిగిస్తుందని అనేకమంది ఈ గుంతల్లో పడి గాయాల ఫాలఅవుతున్నారని వెంటనే




రోడ్లు భవనాల శాఖ అధికారులు స్థానిక భువనగిరి ఎమ్మెల్యేస్పందించాలని కోరారు వెలువర్తి మొగిలి పాక గ్రామాలకు చెందిన అనేకమంది ప్రజలు అరూరు వేములకొండ గ్రామాల్లో బ్యాంకు పనుల నిమిత్తం మరియు ఇతర పనుల కోసం నిత్యం ప్రయాణం చేస్తుంటారని వారందరూ ఈ గుంతలమైన రోడ్డు వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఉన్న అధికారులు స్పందించకపోవడం వల్ల ఈ రోడ్డుకు ఈ పరిస్థితి వచ్చిందని వెంటనే ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అదేవిధంగా వెలువర్తి గ్రామం నుండి వలిగొండకు ప్రయాణం చేసే వలిగొండ వెల్వర్తి గ్రామాల మధ్యన వర్షాకాలం వచ్చిన సందర్భంలో ఇబ్బందులకు గురిచేసి కల్వర్టులను బ్రిడ్జిలుగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లను మంజూరు చేయాలని వెల్వర్తి-కేర్చిపల్లి గ్రామాల మధ్యన ఉన్న బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు,శాఖ కార్యదర్శి కల్కూరి వాసు,కూచమల్ల కిష్టయ్య,గ్రామ రైతులు ఎడవెల్లి పాపయ్య, నరసింహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డ్ పై నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలు

**-నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోండి**
**-సిపిఎం నేత వై విక్రమ్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ నిబంధనలు పాటించకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ కు కూడా తీవ్ర ఆటంకాలు కలిగే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ కు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డు కు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారనీ, కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్టర్ గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిభందనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్ లను కార్పొరేషన్ అధికారులు చెక్ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిభందనలు ప్రకారం లేని బిల్డింగ్ లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం,ఎస్ కె.షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వానదేవుడి కోసం బ్రతుకమ్మ



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో మంగళవారం రోజు వర్షాలు పడటం లేదని గ్రామ పంచాయతీ పరిధి ఎల్లమ్మ గుడి దగ్గర మహిళలు బతుకమ్మ ఆడుతూ వాన దేవుడిని మాపై కరుణించి త్వరగా వానలు పడాలని వేడుకున్నారు.

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం




తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీలు,పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సన్మానం కార్యక్రమమును పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేదిసర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విద్యార్థులతో తోటి ఉపాధ్యాయులతో మంచి పేరు తెచ్చుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారని,కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని విద్యార్థులు జీవితాంతం మర్చిపోరని తెలిపారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న అతిధి ఉపాధ్యాయులు కూడా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడి వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులతో వారికున్న బంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ ప్రత్యేక పరిపాలన అధికారి సంధ్య మాజీ ఎంపిటిసి బండారు ఎల్లయ్య, గ్రామ తాజా మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి రైతు హక్కుల సాధన సమితి మండల విభాగం జిల్లా అధ్యక్షురాలు కంది చంద్రకళారెడ్డి,పైళ్ళ మల్లారెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులుఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28 బస్తాల పిడిఎస్ బియ్యం నిల్వలను రైడ్ చేసి పట్టుకున్న మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మంగళవారం ఉదయం బంగారిగడ్డ లో ఒకరి ఇంట్లో నిల్వచేసిన 28 బస్తాలు పి.డి.ఎస్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. బియ్యాన్ని బంగారుగడ్డకు చెందిన 1). షేక్ అమన్ మరియు 2).మాదినేని నాగార్జున అనే ఇద్దరు వ్యక్తులు బంగారుగడ్డ లో షేక్ అమన్ తన ఇంట్లో నిలువ చేసినట్లు సమాచారం రాగా, మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ వారు రైడ్ చేసి అట్టి 28 బస్తాల పిడిఎస్ (28ఐ40కేజీ=1120కేజీ) బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్న సి.ఐ నాగార్జున మిర్యాలగూడ టూ టౌన్.

## ఘనంగా జరిగిన మేజర్ గ్రామ పంచాయతీ 75వ మహోత్సవం

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :



తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామం 75 వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా గా తల్లాడ గ్రామం లో ఎమ్మార్వో, ఎండిఓ, గ్రామ పంచాయతీ, తల్లాడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లాడ మండలం, తల్లాడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆషా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మొక్కలు నాటారు, అనంతరం తల్లాడ గ్రామం లో వన మహోత్సవం ర్యాలీ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు అందరు మొక్కలు నాటాలని ప్రజలకు తెలియజేసారు. పాఠశాల చిన్నారులు మంచి గా చదువు కోవాలిని అభివృద్ధిలోనికి రావాలని ఆశీర్వదించారు.వన మహోత్సవం కార్యక్రమం లో పాలు పంచుకున్న అందరికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క జన్మదినము సందర్భంగా ములుగులోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ లు కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో బీసీల కులగణన చెప్పట్టి బీసీల జనాభా దమాషా ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## వైరా గ్రంథాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**-తనిఖీలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :


వైరా గ్రంథాలయాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి వసతులు ఉన్నాయి, బిల్డింగ్ పరిస్థితి ఏంటినీ అడిగి తెలుసుకుని కొన్ని వసతులు చేయాలని అధికారులకు సూచనలు చేసినారు. అదేవిధంగా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదినేని సునీత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారం యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పల్లపు కొండలు, వాడపల్లి రామారావు, ఏదునూరి శ్రీను, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, మేదరి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం





**-వ్యవసాయ,సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం మరియు చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనా వి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని,ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆగస్టు నెలలో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి యొక్క కోరిక అని అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు, సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు.ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువల న ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్, లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్ ను 97% పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నవని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతోపాటు నాగార్జునసాగర్ ఆయకట్టు కి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగం లోనికి తేవడం తో పాటు జూలూరు పాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరు కు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ ఆయకట్టు మూడు లక్షల ఎకరాలకు మొత్తం పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే నా యొక్క ప్రజల యొక్క కోరిక అని మంత్రి తెలిపారు.ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని, అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని అన్నారు. గోదావరి పై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**-పాల్గొనను ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కోమటి రెడ్డి, మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం అర్బన్ ప్రతినిధి ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10:30 గంటలకు రఘునాథపాలెం మండలం వీ.వెంకటాయపాలెంలోని ఐడిఓసిలో జరిగే రైతు భరోసా జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు కూసుమంచి మండలం పోచారంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు.సాయంత్రం 4గంటలకు నాయకన్ గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.తర్వాత సాయంత్రం 4:30 గంటలకు ఈశ్వర మాదారంలో హై లెవెల్ బ్రిడ్జి, సాయంత్రం 5:30 గంటలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో హై లెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాములను మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# కొత్త చట్టాలపై లాయర్ల దీక్షకు ప్రజా సంఘాల సంఘీభావం



**తరంగాలు /ఖమ్మం టౌన్** కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులో వచ్చే విధంగా తీసుకొచ్చిన నూతన చట్టాల ను నిరసిస్తూ ఖమ్మం కోర్టు ఎదుట లాయర్లు తలపెట్టిన నిరసన దీక్షకు మంగళవారం ప్రజా సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ కొత్త చట్టాల రూపకల్పన సందర్భంగా పార్టీలు , ప్రజా సంఘాలు , మేధావులు , విద్యావంతులు , లాయర్లను సంప్రదించకుండా , చర్చించకుండా ఏకపక్షంగా చట్టాల అమలుకు పూనుకోవడం వల్ల తీవ్రమైన సంక్షోభం తో పాటు అమితమైన నష్టాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజాస్వామిక దేశంలో ఏ చట్టమైన ప్రజాస్వామ్యక బద్ధంగా ప్రవేశపెట్టాలని అలా కాకుంటే ప్రజలకు తీవ్రమైన నష్టాలు జరుగుతాయని ఆరోపించారు . కేవలం తమ పార్టీ ఎదుగుదలకు తమ లబ్ధికి కేంద్ర ప్రభుత్వం లోని మధ్య జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు . గతంలో పోలీస్ కస్టడీ 15 రోజులు కాగా నేడు ఈ కొత్త చట్టాల వల్ల 60 నుండి 90 రోజుల వరకు కస్టడీని పొడిగించడం వలస చట్టం ను గుర్తుకు తెచ్చుతుందన్నారు . సత్వర న్యాయం కోసం మరింత నాణ్యమైన న్యాయం కోసమే ప్రవేశ పెట్టాము అనే ఈ చట్టాలతో న్యాయం కాకుండా అన్యాయమే జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు . ఈ చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసి , అందరితో చర్చించి , ఏకాభిప్రాయాన్ని సాధించి , అందరికీ ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దిన అనంతరమే చట్టాల అమలుకు శ్రీకారం చుట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల బాధ్యులు బానోతు బద్రు నాయక్ , ఇతర ప్రజాసంఘాల బాధ్యులు పుల్లూరు నాగయ్య , వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు

# హోంగార్డ్ ఆఫీసర్స్ కు ఆర్థిక సహాయం

**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలోని హోంగార్డు ఆఫీసర్స్ కు ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోన హోంగార్డులకు,అదేవిధంగా హోంగార్డు కుమార్తెల వివాహాలు కోసం మంజూరైన ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందుకున్న వారిలో హోంగార్డు ఆఫీసర్లు వెంకటేశ్వర్లు,ఉపేందర్,నవీన్,కోటేశ్వరరావు, కిషన్ వున్నారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏ సి పి సుశీల్ సింగ్,ఆర్ ఐ సురేష్ పాల్గొన్నారు. హోంగార్డు అసోసియేషన్ పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్స్ రికవరీ అండ్ హ్యాండ్ ఓవర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ మిర్యాలగూడ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి ఈ ఐ ఆర్) పోర్టల్ను ఉపయోగించి పోగొట్టుకున్న మరియు దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి, ఈరోజు వాటిని నిజమైన యజమానులకు తిరిగి మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి.నాగార్జున అందజేయడమైనది. ఈ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ కానిస్టేబుల్ ఎం. రామకృష్ణ ని మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి. నాగార్జున అభినందించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** నయీంనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన,వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు పాఠాలతో పాటు,నైతికవిలువలు, సహ పాఠ్య కార్యకలాపాలలో కూడా విద్యార్థులను తీర్చిదిద్ది,వారిలోని సృజనాత్మకతను వెలికితీసే విధంగా తమ విద్యావిధానం రూపొందించబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,కోఆర్డినేటర్ శివకోటేశ్వరరావు, ప్రిన్సిపల్ సీమ,అకాడమిక్ డీన్ ప్రవీణ్,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల కు జ్యోతిష రత్న పురస్కారం




**కూకట్ పల్లి తరంగాలు** కె పీ హెచ్ బీ కాలనీ కి చెందిన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావు కి జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం జరిగింది. ఈ నెల 07 వ తేదీన, హబ్సిగూడ లోని, కినారా గ్రాండ్ లో, జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో, ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో నెల్లుట్ల సేవలను కొనియాడారు. విశ్వ జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, ఎల్ ఎస్ సిద్ధాంతి, పెండ్యాల సూర్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలోని ప్రాక్టీసింగ్ స్కూల్, ప్రైమరీ స్కూల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సమస్యలతో సతమాతమవుతున్నారని అన్నారు. పాఠశాలలలో త్రాగునీరు మూత్రశాలలు మరుగుదొడ్లు అదేవిధంగా డైనింగ్ హాలు, ఆట వస్తువులు లైబ్రరీ ల్యాబ్ స్కావెంజర్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు అన్ని ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు అలాగే పాఠశాలల్లో పూర్తిస్థాయి టీచర్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అలాగే కొన్నిచోట్ల ఇన్చార్జి హెచ్ఎంలు ఉండటం వలన విద్యార్థులకు అందుబాటులో ఉండలేకపోతున్నారని కావున తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి రెగ్యులర్ హెచ్ఎం లను నియమించాలని, రెగ్యులర్ ఎంఈఓ లను కూడా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ బాలగోని రాకేష్ జిల్లా నాయకులు రాజేష్,రాకేష్,శివ తదితరులు పాల్గొన్నారు

# అయ్యా మా గోడు ఆలకించండి



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:



మండలం బండౌతపురం గ్రామపంచాయతీ పరిధిలోని బొబ్బిలి కోటకు చెందిన రైతులు పోలాల దగ్గరికి వెళ్లడానికి దారి లేకుండా పోయింది. ఉన్న దారిలో చెట్లు పెరగడం వల్ల చాలా మంది రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. సాగు చేయడానికి ఎంతో కష్టమవుతుంది. ఊరు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని అంటున్నారు .రైతు లు వెంకట్ రెడ్డి, దీపక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రేక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి మాది ఊరు చుట్టూ తిరిగి వెళ్లాలంటే సమయానికి సాగు చేయలేకపోతున్నామన్నారు.గత ఐదు సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకంలో రోడ్డు వేశారు.మళ్లీ అప్పటినుండి ఇప్పటివరకు ఆ రహదారిని ఎవరూ పట్టించుకోవడంలేదని , గత ప్రభుత్వములో ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వమైనా మా గోడు విని ఆ రోడ్డుకు ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేయించి మాకు దున్నుకోవడానికి పొలాల వద్దకు వెళ్లడానికి వీలుగా దారి మరమత్తు పనులు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

# ప్రజా నాయకులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కి పలు వినతులు



కుత్బుల్లాపూర్ తరంగాలు

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి పలు వినతులు సమర్పించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తిచేసుకోవడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేస్తానని తెలియజేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించాలి







**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు డి. మధుసూదన్ నాయక్, సన్యాసయ్య లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారికి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వన మహోత్సవం క్రింద జిల్లాలో మొక్కలు నాటుతున్నట్లు, నేషనల్ హైవే, కెనాల్ బండ్ ల వద్ద మొక్కలు నాటుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ల క్రింద జిల్లాలో 50 పాఠశాలలు గుర్తించి మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వారంలోగా లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయనున్నట్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తర్వాత మాల్ లతో టై అప్ చేసి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కు హాట్ స్పాట్ లు గుర్తించి ముందస్తుగా కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. మందులు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసినట్లు అన్నారు. బదిలీలు నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేస్తామన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఈఈ పిఆర్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం





**-పరకాల ఎమ్మెల్యే రేవు ప్రకాష్ రెడ్డి.**

తరంగాలు/ సంగెం

మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులను అన్ని విధాలగా ఆదుకుంటామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని ఖిలా వరంగల్ మండలం గుంటూరుపల్లి, గాడిపల్లి పరిధిలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయే రైతుతో, ఎయిర్పోర్ట్ నిర్మాణ ఆవరణలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు తొలిదశలో విమానాల రాకపోకలకు వీలుగా భూమిని సేకరించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు, ఆయా గ్రామాల రైతులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.వ్యవసారంగం పైన ఆధారపడి ఉన్న మధ్యతరగతి కుటుంబాలు మావని రైతులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకోవచ్చారు.భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం ప్రకటించిన భూముల విలువ తక్కువగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.గాడేపల్లి లో సుమారు 12 మంది ఇండ్లు కోల్పోతుండడంతో , వారి ఇండ్లను సందర్శించి ఇంటి యజమానులకు తగు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.భూములు కోల్పోతున్న అన్నదాతలు వరంగల్ పట్టణానికి చేరువలోనే ఉన్న గుంటూరు పల్లికి అతి సమీపంలోనే రహదారి పోయే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వరరావు, కార్పొరేటర్ గద్దే బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాధవరెడ్డి, అధికార ప్రతినిధి జనగాం రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కందకట్ల నరహరి, అంజన్ రావు, కాపుల కనపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం చంద్రమౌళి, గుంటూరు పల్లి గ్రామ అధ్యక్షుడు కందిమల్ల శ్రీకాంత్, కొంగర భాస్కర్, గోపాలపు రాధాకృష్ణ, దండ నరేష్, రామారావు, గోపాలపు వినయ్, పూర్ణయ్య, భద్రయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చెయ్యాలి సీస్ శాంతి కుమారి

-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి..
-పెండింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు పూర్తి చేయాలి
-విద్యార్థుల ఏకరూప దుస్తులు, పాఠ్యాంశ పుస్తకాల పంపిణీ పూర్తి
-సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు
-పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి




తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి
వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్ లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీ సేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని, ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు, వారి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆ రుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్ లను పకడ్బందీగా నిర్వహించా లని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు, పట్టణాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మంచినీటికై సంపులు నిర్మించాలని, వాటి ద్వారా వంటగదిపై ఉన్న సింటెక్స్ ట్యాంక్ లో నీరు నింపాలని, మంచినీటికై వేరే సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలు భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి స్టీల్ బేసిన్లు ఏర్పాటు చేయాలని, వృధా నీరు ఇంకుడు గుంతల ద్వారా ఆదా చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి సదుపాయం, టాయిలెట్, రిపేర్లు, వంటగదిలో ఎత్తైన ప్రదేశంలో కూరగాయలు ఉంచాలన్నారు. దోమలు మరియు పాములు రాకుండా తలుపులు కిటికీలు రిపేరు చేయించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారితో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ వారు మీరు ఎక్కడ నిలువ కుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రైడే పాటించాలన్నారు.జిల్లా వైద్య అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలను వెంటనే సిద్ధపరచాలని, యుద్ధ ప్రాతిపదికన అన్ని రిపేర్లు చేయించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు అందుబాటులో లేకపోతే అందుకు అధికారులే బాధ్యులని హెచ్చరించారు.డి సి హెచ్ వారి పరిధిలోని అన్ని జనరేటర్లు వెంటనే రిపేరు చేయించాలన్నారు. వర్షాకాలంలో కరెంటు కోత వల్ల ఆసుపత్రుల్లో అంధకారం ఉండరాదు అన్నారు. జనరేటర్ రిపేరుకు కావలసిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. తదుపరి టిసిఎంఎస్ వారి ద్వారా టెండర్లు పిలిపించి జిల్లాలోని అన్ని ఆసుపత్రిలో గల జనరేటర్లు రిపేర్ చేయిస్తామన్నారు.ఈ సమావేశంలోడి ఆర్ డి ఓ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు , ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ మణెమ్మ, ఈ ఈ పి ఆర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కాలనీ లో వనమహోత్సవం హరిత వైభవోత్సవంగా విరజిల్లాలి





-అంతర్గత రోడ్లలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి తరంగాలు
చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప కమిషనర్ వంశీ కృష్ణ శేరిలింగంపల్లి జోన్ యుబీడీ డైరెక్టర్ అనిల్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరమైన విషయం అని,ప్రతి కాలనీ లో వనమహోత్సవం హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని, కాలనీలు పచ్చని మణిహారం గా మారునుందని, కాలనీ లో ప్రధాన రహదారికిరువైపుల, అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని , మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ ల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో తెలంగాణ తొలి సీఎం శ్రీ కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిఢవిల్లుతున్నది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటుతామని, ఔషధ గుణాలు గల మొక్కలు , పండ్ల జాతుల మొక్కలు నాటి ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షిస్తామని, హరిత హారం లో మొక్కలు నటాడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచే బాధ్యత తీసుకున్నాం అని, హరితహారం తో తెలంగాణ లో అడవుల శాతం పెరిగినది అని,లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి- వాటిని కాపాడాలిఅని, మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని ,కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని , మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని ,నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు యు బి డి మేనేజర్లు సమీరా ,విక్రమ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి ని సన్మానించిన రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి తరంగాలు
గత కొన్ని సంవత్సరలుగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను ఉత్తిర్ణులుగా తీర్చిదిద్ది , పాఠశాల అభివృద్ధి కొరకు ఎనలేని సేవలందించి బదిలీ అయి వేరే పాఠశాలకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ సన్మానించారు. లింగంపల్లి డివిజన్, మసీదు బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి బదిలీ అయి వేరే ప్రాఠశాలకు వెళ్తున్న సందర్భంగా స్కూల్ సిబ్బంది నిర్వహించిన ఫేర్వెల్ ఫంక్షన్ లో పాల్గొని శాలువాతో సత్కరించి సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు ఉత్తీర్ణులుగా తీర్చిదిద్ది, మంచి నడవడికను నేర్పించి, పాఠశాల అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు, అలాగే ఎంతో మంది ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడని ,కొత్తగా నియమితులైన ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి లాగా పనిచేయాలని సూచించారు.

# ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు తరంగాలు
అమనగల్లు ఏ.బీ.వీ.పీ శాఖ ఆధ్వర్యంలో 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమనగల్లు పట్టణంలోని వివేకానంద విగ్రహం దగ్గర ఏ.బీ.వీ.పీ నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్తులతో కలిసి నగర కార్యదర్శి పురుగుల శివ ఏ.బీ.వీ.పీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏ.బీ.వీ.పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ మాట్లాడుతూ 76 సంత్సరాలలో ఏ.బీ.వీ.పీ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘాగా ఎదిగి అనేక సమస్యలకు పరిష్కారానికి కారణమైంది సమాజ సేవలో కూడా పాత్ర పోషిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు లండం మల్లేష్,నాయకులు సురేష్, నరేశ్, అంజి, CH మల్లేష్,సుమన్, శివా చారీ, సాయి, శివ, అజయ్ పూర్వ నాయకులు... ఎర్రవోలు మహేష్, వరికుప్పల శ్రీను, పాతకోట శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 76వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం తరంగాలు
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం లో విద్యార్థులు నిర్వహించి ఏబీవీపీ జెండా ఆవిష్కరణ చేశారు.సందర్భంగా ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కళ్లెం. సూర్యప్రకాష్ మాట్లాడుతూ... ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్)... 1949 జూలై 9 న ప్రారంభమైన విద్యార్థి సంస్థ.. మన దేశ ఘన చరిత్ర ఆధారంగా మన దేశ స్వాతంత్ర్యం కోసం బలిదానం అయిన లక్షలాదిమంది పోరాట స్ఫూర్తి కేంద్రంగా వ్యక్తి లో మార్పు కొరకు దేశం కోసం బతకాలి అంటూ వ్యక్తి మారితే వ్యవస్థ,దేశం మారుతది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ.సంజీవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్,నగర కార్యదర్శి మహేందర్,అశ్వంత్,నని, అజేయ్,ఆదిత్య పూర్వ విద్యార్థి నాయకులు శశిధర్ రెడ్డి,సాయి తేజ,సందీప్,సాయి,విద్యార్థి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి మార్కెట్ చైర్మన్ గా బండారు శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి తరంగాలు**
వనపర్తి మార్కెట్ చైర్మన్ గా బండారు శ్రీనివాస్ గౌడ్ రెండవసారి నియమితులు కావడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, వ్యాపారవేత్త ఎస్ఎల్ఎన్ రమేష్, అంగడి నరేందర్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, శ్రేయోభిలాషులు చంద్రపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, గోనూరు రాజు, ఏర్పుల రవి యాదవ్, వినోద్ గౌడ్, ఖాజా బాబా, నరేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బస్తీరాం, ఆర్యవైశ్య సంఘం నేత బాదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్లిన AE కి సన్మానం



**ఖిల్లా ఘనపురంతరంగాలు**
ఖిల్లా ఘనపురం మండలం పంచాయతీరాజ్ శాఖ AE గా విధులు నిర్వహించే కబీర్ దాసుగారు DE గా పదోన్నతి పొంది నాగర్ కర్నూల్ కు బదిలీ అయిన సందర్భంగా ఆయనకు ఖిల్లా ఘనపురం మండల నాయకులు సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో మణిగిల్ల తిరుపతిరెడ్డి, న్యాయవాది బుచ్చన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదికి బేడీలు వేయడంపై నిరసన



**కల్వకుర్తి తరంగాలు**
భద్రాచలం బార్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ న్యాయవాది కృష్ణ ప్రసాద్ పై తప్పుడు కేసులో నమోదు చేసి బేడీలు వేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యలు అంటూ కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్ట్ ఆవరణంలో నిరసనకు దిగారు ఆయనపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# 40 యేండ్ల గా ఉన్న సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి తరంగాలు**
పట్టణం లో ఇందిరానగర్ కాలనిలో ఉన్న 11kv అగ్రికల్చర్ కరెంట్ వైర్ల్ తొలగించాలని గత కొంత కాలంగా మబ్బు రామరాజు ex కౌన్సిలర్ అధికారులను ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదు... కల్వకుర్తి ఎమ్మెల్యే గా గెలిచిన కసిరెడ్డీ నారాయణరెడ్డి నీ పట్టుబట్టి ఇందిరానగర్ ప్రజల కోరికను తీర్చాలని కోరడం తో. మాజీ సర్పంచ్ భృంగి ఆనంద్ కుమార్ షానవాజ్ ఖాన్ సహకారం తో 11kv వైర్లను తొలగించడం జరిగింది తొందర్లోనే ఎమ్మెల్యే తో కాలనిలో కార్యక్రమం నిర్వహించి. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాం అని మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు తెలియ జేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కి AE శ్రీనివాసులు కి కృజ్ఞతలు చెలియజేశారు.

# ఘనంగా జియో బిపి 4 వ ఫౌండేషన్ డే



**-హనుమకొండ అలంకార్ జంక్షన్ వద్ద గల జియో బిపి ఫిల్లింగ్ స్టేషన్లో అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన.**
**-ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ సిఐ శుకుల్**



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
హన్మకొండ అలంకార్ జంక్షన్ వద్ద గల జియో బిపి ఫిల్లింగ్ స్టేషన్ లో జియో బిపి సంస్థ నాలుగవ ఫౌండేషన్ డే వేడుకలు ఆపరేటర్ వరుణ్ రెడ్డి, ఏరియా మేనేజర్ అరవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియో బిపి పెట్రోల్ బంక్ లో అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పెట్రోల్ బంక్ సిబ్బందికి హనుమకొండ అగ్నిమాపక శాఖ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఆయిల్, గ్యాస్ అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వినియోగించాల్సిన వస్తువులు, ఏ సమయంలో వేటిని వినియోగించాలనే దానిపై ప్రదర్శించి చూపారు. ముందుగా జియో బిపి 4వ ఫౌండేషన్ డే సందర్భంగా హనుమకొండ ట్రాఫిక్ సిఐ శుకూల్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి



కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేటర్ వరుణ్ రెడ్డి, ఏరియా మేనేజర్ అరవింద్ రిలయన్స్-జియో బిపి వెంచర్ ప్రారంభించి మంగళవారం తో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగవ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా ముందస్తుగా నాలుగో ఫౌండేషన్ డే వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులతో పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా జియో బిపి ఫిల్లింగ్ స్టేషన్లో ఆక్టివ్ టెక్నాలజీ ప్రీమియల్ ఫియల్ మార్కెట్ ధరకు లభిస్తుందన్నారు. దీనివల్ల ఇంజన్ కండిషన్గా ఉండటం తో పాటు మైలేజ్ కూడా ఎక్కువగా వస్తుందన్నారు. అదేవిధంగా మా బంకులో జూన్ 10 నుండి ఆగస్టు 20 వరకు గోల్డ్ స్కీం నిర్వహించడం జరుగుతుందన్నారు. జియో బిపి బంకులో 200 రూపాయల పెట్రోల్ పోయించుకున్న వారి సెల్ ఫోన్ నెంబర్ ఎంట్రీ చేసుకొని నెలకు ఒకసారి 15వేల రూపాయల గోల్డ్ ఒచర్ తో పాటు స్కీం మొత్తం ముగిసిన తర్వాత వినియోగదారులు ఒక లక్ష గోల్డ్ ఓచర్ గెలుపొందే అవకాశం ఉందని అన్నారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ బి సుధాకర్ రెడ్డి, డిఓపి ఎం రాజేందర్, ఫైర్ మెన్లు ఏ రవీందర్ ,ఎండి యాకూబ్, హెచ్ జి శ్రీనివాస్, పెట్రోల్ బంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్ల పండుగ





**-దేశమంతటా ఒకే రోజు వేడుకలు..**
**-బంజారా సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
పర్వతగిరి మండలం పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో బంజారాల శీత్ల పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని అరాదిస్తు తమ పాడి పంటలు బాగుండాలి అంటూ ప్రకృతిలో ఉన్న ఏడుగురు దేవతలు హిగ్లాజ,సీత్లా,మేరమ,తుళజ,ద్వళంగర్,మంత్రల్, దేవతలతో పాటు ఈ దేవతల తమ్ముడు అయిన లూక్డియా దేవుని ప్రతిష్టించి ఆషాడ మాసంలో మంగళవారం రోజున సీత్ల పండుగను ఘనంగా జరుపుకుంటారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులబారిన పడి మృత్యువాత పడుతుంటాయి. అలా విలువైన పశుసంపద అంతరించిపోకుండా ఉండేందుకు గిరిజనుల ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. గిరిజనుల ఆరాధ్య గురువు సేవాలాల్ మహరాజ్ హయాంలో సాథీ భవాని ఏడుగురు మాతలు పేరిట తండా చివరలో అడవికి సమీపంలో అమ్మవార్లను నెలకొల్పి కొలవడం ప్రారంభించారు. గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ తదితరులకు పూజలు చేస్తున్నట్లే, గిరిజనులు ఏడుగురు అమ్మవార్లను పూజిస్తుంటారు. ఏడుగురు అక్కాచెల్లెల్లు. ఏడుగురు అమ్మవార్లలో చిన్నదైన సీత్ల దేవి పేరిట సీత్ల పండుగను జరుపుకొంటారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రోజున అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటే తమ పశు సంపదకు ఎలాంటి హాని జరగదని గిరిజనుల నమ్మకం. అందుకే, ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ప్రత్యేక నైవేద్యాలు, పూజలు సీత్ల పండుగ కొరకు తండా చివరలో ఏర్పాటు చేసిన అమ్మ వార్ల గద్దెలను జాజుతో పాటు ప్రకృతి లో లభించే రకరకాల పుష్పాలు, ఆకులతో అందంగా అలంకరిస్తారు. పెళ్లి కాని యువతులు తండాలోని తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా తయారు చేసి తీసుకొచ్చిన గుడాలు,(గుగ్గిలాలు)బెల్లంతో చేసిన అన్నం తో పాటు ధూపా దీపాలు లను నైవేద్యాలతో పాటు ఉల్లిగడ్డలు, ఇతర పూజా సామాగ్రిని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. మేతకు వెళ్లిన ఆవులు సాయంత్రం ఇంటికి వచ్చే వరకు పూజారులు ఉపవాసంతో ఉంటారు. ఆవులు తిరిగి వచ్చిన అనంతరం పూజలు ప్రారంభిస్తారు. పూజల అనంతరం గిరిజనులు అమ్మ వార్లకు మేకలను, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. బలి ఇచ్చేటప్పుడు వచ్చే రక్తం, పేగులు, ఉడకబెట్టిన గుడాలు కలిపి ప్రత్యేక పదార్థం చేస్తారు. పూజల అనంతరం ఈ పదార్థాన్ని దేవతల గద్దెల సమీపంలో నిలిపి ఉంచి దేవతల తమ్ముడు అయిన లూక్డియా దేవుని ఏడుగురు దేవతలకు ఎదురుగా ప్రతిష్టించి ఈ దేవతల దగ్గర నుండి లూక్డియా దేవునికి బలిచ్చిన జంతువు పేగును కట్టి ఆ పేగు పై నుండి పశు వులను దాటవేస్తారు అలా పండుగను దాటుడు పండుగగా గుర్తించారు అక్కడ చేసిన నైవేద్యాలను పశువులపై చల్లుతారు. ఇలా చేయడం వల్ల అమ్మవార్ల చూపు వాటిపై పడి, అవి బాగుంటాయని చెబుతారు. ఆషాఢ మాసంలో ఒక్కో మంగళవారం, ఒక్కో తండాలో సీత్ల పండుగ చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సీత్లా పండుగ తర్వాత మరుసటి రోజు నుండి తీజ్ పండుగను నిర్వహిస్తారు.

**-బంజారాలు సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోయారు**

**-బంజారాల సంస్కృతి ప్రతీక సీత్ల భవాని**

ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతి సంపద యొక్క పరీరక్షకులుగా జరుపుకునే పండుగ సీత్ల భవాని. ఈ పండుగ బంజారాల ఔన్నత్యాన్ని చాటుతుంది. దీనిని ఆషాఢ మాసంలో ఒక మంగళవారం జరుపుతారు. ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరపడం ఆనవాయితీ. ఇది లంబాడీల పండుగలలో మొదటిది. అని తెలిపారు. బంజారా గిరిజనుల దైవమైన సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి బంజారా పౌరుడు నడవాలని వారు చూపిన మార్గంలో ప్రయాణించాలి అని. ఈ సీత్ల పండుగను ప్రతి గ్రామంలో ప్రతి తండాలో అంగరంగ వైభవంగా జరుపుకొని తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.



# దిశా నడుముపై టాటూ.. అర్థం ఏంటో తెలుసా..?


దిశా పటానీ సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో ఒకరు. లోఫర్ సినిమాతో కథానాయికగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయిపోయింది. దివంగత హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ నటించిన ఎంఎస్ ధోని చిత్రంతో బీటౌన్?లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న దిశా.. ఇక చాలా కాలం తర్వాత ఇప్పుడు కల్కి సినిమాతో మరోసారి సౌత్ అడియన్స్ ముందుకు వచ్చింది ఈ బ్యూటీ. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, అమితాబ్, కమల్ హాసన్, దీపికా పదుకొణె నటించిన కల్కి సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ వర్షం కురిపిస్తుంది. విడుదలైన రెండు వారాల్లోనే రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సెన్సెషన్ క్రియేట్ చేసింది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.900 కోట్లు రాబట్టింది. భారీ తారగణంతోపాటు భారీ బడ్జెట్?తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ మూవీ థియేటర్లలో విజయవంతంగా దూసుకుపోతుంది. ఇందులో ప్రభాస్ జోడీగా దిశా పటానీ నటించింది. అయితే సినిమా విడుదల సమయంలో దిశా చేతిపై పీడీ (%ూణ%) టాటూ కనిపించడంతో నెట్టింట పెద్ద ఎత్తున చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు మరో కొత్త టాటూతో కనిపించింది దిశా. ప్రభాస్ కల్కి సినిమాతో తన అనుభవాన్ని షేర్ చేస్తూ కొన్ని ఫోటోస్, వీడియోస్ పంచుకుంది దిశా పటాని. ఇందులో ఈ బ్యూటీ నడుముపై అర్థం కానీ విదేశీ భాషలో ఉన్న టాటూ కనిపించింది. ఇది చూసిన నెటిజన్స్ అసలు ఆ టాటూ అర్థమేంటనీ తెగ ఆరా తీస్తున్నారు. ఆ టాటూ అర్థం తెలుసుకోవడానికి తెగ ట్రై చేస్తున్నారు. దిశా నడుము మీద ఉన్న టాటూ హీబ్రూ భాషలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్, ఆసియా, ఆఫ్రికా మధ్య ఉండే కొన్ని దేశాల్లో ఈ భాష మాట్లాడతారు. “అతడు నమ్మే ప్రతిదీ పొందవచ్చు” అని ఆ టాటూ అర్థమని తెలుస్తోంది. ఇక దిశా కొత్త టాటూపై ఫన్నీగా కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.



# డీజే టిల్లుతో రొమాన్స్ చేయనున్న టాక్సీవాలా భామ!

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు సక్సెస్ సాధించడం చాలా అరుదు. కానీ ప్రియాంక జవాల్కర్ తొలి సినిమా ‘టాక్సీవాలా’తోనే హిట్ కొట్టేసి, లక్కీ హీరోయిన్ అనిపించుకుంది. చూడ్డానికి నార్త్ అమ్మాయిలా ఉండటం కూడా ప్రియాంకకు కలిసొచ్చిందని చెప్పాలి. రెండో సినిమా ‘ఎస్ఆర్ కళ్యాణమండపం’తో ద్వితీయ విఘ్నాన్ని కూడా దాటేసింది. హిట్టయిన రెండూ చిన్న సినిమాలే కావడంతో ప్రియాంకకు అవకాశాలు పెద్దగా రాలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ అందాలభామ బంపర్‌ఆఫర్ కొట్టేసిందని తెలుస్తున్నది. ‘టిల్లు స్కేర్’లో క్షణకాలం మెరిసిన ప్రియాంక, ‘టిల్లు క్యూబ్’లో రాధిక 3.0గా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్. ‘డీజే టిల్లు’లో రాధికగా నేహాశెట్టి నటించింది. ప్రస్తుతం అందరూ ఆమె పేరును మర్చిపోయి, రాధిక అనే పిలుస్తున్నారు. ‘టిల్లు స్కేర్’లో కథానాయిక లిల్లీగా అనుపమాపరమేశ్వరన్ నటించినా, ఆమెను అందరూ రాధిక 2.0 అనే పిలుస్తున్నారు. ఇప్పుడు ‘టిల్లూ క్యూబ్’లో ప్రియాంక జవాల్కర్ నటించనున్నట్టు వార్తలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే ఈ ముద్దుగుమ్మ కూడా రాధిక 3.0గా మారిపోవడం ఖాయం. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ వేరే సినిమా పనిలో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత ‘టిల్లూ క్యూబ్’ ఉంటుందని తెలుస్తున్నది.

# నానితో ఆ సీన్ చేయడానికి కండీషన్ పెట్టిన హీరోయిన్.




నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. హిట్స్ ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు నాని. వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ మంచి హిట్స్ అందుకుంటున్నాడు. దసరా లాంటి మాస్ మసాలా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న నాని.. ఆ వెంటనే హాయ్ నాన్న అంటూ సాఫ్ట్ స్టోరీతో హిట్ కొట్టాడు. సినిమా సినిమాకు వేరియేషన్ చూపిస్తూ నటుడిగా అంచలంచలుగా ఎదుగుతున్నాడు నాని. నాని సినిమా అంటే మినిమమ్ గ్యారంటీ.. ప్రేక్షకులకు కూడా నాని నటన చూసేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. నాని సినిమాలు చాలా క్లిన్ గా ఉంటాయి. ఎక్కువ బూతులు, బోల్డ్ , రొమాంటిక్ సీన్స్ లేకుండా నీట్ గా ఉంటాయి. నానితో సినిమాలు చేయడానికి చాలా మంది హీరోయిన్ ఆసక్తి చూపిస్తారు. తాజాగా ఓ హీరోయిన్ నాని సినిమా గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. నాని సినిమాలో ఓ సీన్ లో నటించడానికి షాకింగ్ కండీషన్ పెట్టిందట ఓ ముద్దుగుమ్మ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.? కృతి శెట్టి. నాని సినిమాల్లోనూ ఈ మధ్య లిప్ లాక్ సీన్స్ కనిపిస్తున్నాయి. శ్యామ్ సింగరాయ్ సినిమాలో కృతిశెట్టితో నాని లిప్ లాక్ సీన్ ఉంటుంది. అలాగే హాయ్ నాన్న సినిమాలోనూ మృణాల్ తో ఓ లిప్ లాక్ సీన్ ఉంటుంది. అయితే శ్యామ్ సింగరాయ్ సినిమాలో లిప్ కిస్ సీన్ సమయంలో కృతి శెట్టి ఓ కండీషన్ పెట్టిందట. ముద్దు సీన్ లో నటించే సమయంలో తన చుట్టూ ఎవ్వరూ ఉండకూడదు అని చెప్పిందట. డైరెక్టర్ కెమెరా మెన్ తప్ప తన చుట్టూ ఇంకెవరూ ఉండకూడదు అని కండిషన్ పెట్టిందట. చుట్టూ జనం ఉంటే ఆ సీన్ చేయాలను అని చెప్పడంతో దర్శకుడు ఆమె కంఫర్ట్ కోసం అక్కడ ఎవరు లేకుండా చేశారట. ఇక లిప్ లాక్ సీన్స్ పై గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని అదిరిపోయే ఆన్సర్ ఇచ్చాడు. ప్రతి సినిమాలోనూ లిప్ లాక్ సీన్స్ ఉంటున్నాయి మీరే కావాలని రాయిస్తున్నారా.? లేక డైరెక్టర్స్ కథలో అలా రాస్తున్నారా.? అని అడిగిన ప్రశ్నకు నాని దసరా సినిమాలో కిస్ సీన్ లేదు, అంటే సుందరానికి అనే సినిమాలోనూ లేదు.. మరి మీరు ఎందుకు అలా ఫీల్ అవుతున్నారు అర్థం కావడం లేదు అని చెప్పాడు నాని. ఇక నాని సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది.




# రెండు పార్టులుగా సూర్య కంగువ.. పార్టు 2 షూట్ ఎప్పుడో చెప్పిన కేఈ జ్ఞానవేల్ రాజా

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోన్న కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. కాగా తాజాగా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా చేసిన కామెంట్స్ మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తున్నాయి. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మేం పార్టు 1, పార్టు 2 కోసం కథ రాశాం. కొన్ని ఎక్జయిటింగ్ ఎలిమెంట్స్ ప్రేక్షకులు పార్టు 2ను ఫాలో అయ్యేలా చేస్తాయి. పార్టు 1 కోసం 185 రోజులు షూట్ చేశాం. 2025 చివరలో కానీ 2026 మొదట్లో కానీ పార్టు 2 సెట్స్‌పైకి వెళ్తుంది. 2027 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని చెప్పుకొచ్చారు. ఇలా ఒకేసారి కంగువ పార్టు 1, పార్టు 2 అప్‌డేట్స్ రావడంతో అభిమానుల సంతోషానికి అవధులు లేకుండా పోతుంది. ఈ మూవీ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. టీజర్ గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో సాగుతూ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతోంది. కంగువ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువను స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. 3డీ ఫార్మాట్‌లో కూడా సందడి చేయనుంది కంగువ. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# ఓ ముసలి నక్క అంటూ..హరీష్ శకర్ వార్నింగ్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా పెట్టిన పోస్ట్ సంచలనం రేపుతోంది.హరీశ్ శంకర్ తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో పాటు అభిమానులకు రిప్లయ్ ఇస్తూ వారికి ఎప్పుడూ టచ్‌లో ఉంటారు. అయితే,కొన్నిసార్లు ట్వీట్స్ వార్ కూడా జరుగుతూ ఉంటుంది. ఇపుడు అలాంటి స్టాం÷-రగ్ వార్నింగ్ ఒకటి ట్విట్టర్ చీద్వారా షేర్ చేశారు. వివరాల్లోకి వెళితే..ప్రస్తుతం డైరెక్టర్ హరీష్ శంకర్ రెండు సినిమాలను తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నారు.అందులో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ కాగా మరొకటి రవితేజతో మిస్టర్ బచ్చన్.ఈ నేపథ్యంలోనే మొన్నటికి మొన్న ఉస్తాద్ భగత్ సింగ్ ఆగిపోతుం దంటూ ఓ నెటిజన్ నుంచి కామెంట్స్ వినపడగా గట్టి వార్నింగ్ తో ఇచ్చిపడేశాడు. ఇక తాజాగా మిస్టర్ బచ్చన్ మీద గత కొన్ని రోజులుగా పలు కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఎందుకంటే, ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకుని వచ్చే నెల ఆగష్టు 15న రిలీజ్ కు రెడీ అవుతుంది. దీంతో ఈ సినిమాకి సంబంధించి గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు ఊపందుకుంటున్నాయి. కొంత మంది జర్నలిస్టులు కూడా ఈ సినిమాకి సంబంధించిన లీకులు ఇస్తు వస్తున్నారు.అయితే సినీ సర్కిల్ లో వినిపిస్తున్న గుసగుసల మేరకు..ఒక సదరు జర్నలిస్ట్ గురించి డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా చేసిన ట్వీట్..ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. 'రిలీజ్ దగ్గర పడుతుంది కదా, ఏం పోస్ట్ చేసిన భయపడి తగ్గుతాడు అని ఒక ముసలి నక్క మళ్ళీ మొదలు పెడుతోంది. దయచేసి అలాంటి అపోహలు పెట్టుకోవద్దని మనవి..నా జోలికొస్తే రేపు రిలీజ్ అయినా వదలను'అంటూ హరీష్ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**